## క్లుప్తంగా

### మద్యం బాటిళ్లు స్వాధీనం

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని స్థానిక సాగర్ రోడ్డులో శ్రీ ఆంజనేయ హోటల్‌లో రూ.4వేలు విలువ చేసే 13క్వార్టర్ మద్యం సీసాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఆదివారం పట్టుకొని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వీరబాబు తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రంగశాయిరెడ్డి

నిడమనూరు : మండలంలోని తుమ్మడంలో పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు యడవెల్లి రంగశాయిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, వల్లభరెడ్డి, బాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

హాలియా : పెద్దవూర మండలంలోని గర్నెకుంట, అనుముల మండలంలోని మార్లగడ్డ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

### కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోవద్దు

డిండి: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు చెబుతున్న మాటలను నమ్మి మోసపోవద్దని దేవరకొండ బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ ప్రజలను కోరారు. ఆదివారం మండల పరిధిలోని కామేపల్లి, ఎర్రారం, జాల్‌తండా, గోనబోయనపల్లి, ప్రతాప్‌నగర్, బొగ్గులదోన, గోనకోల్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దేవేందర్‌రావు, ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్, వద్య రమేష్, భీక్యా నాయక్, కిషన్‌నాయక్, రాఘవాచారి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, గిరమోని శ్రీను, మేకల కాశన్న, శ్రీనివాస్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

దేవరకొండ : కాంగ్రెస్ హయాంలోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని దేవరకొండ ఆ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి, గిరిజానగర్‌తండా, బొల్లిగుట్టతండా, వెంకట్‌తండా, గొట్టిముక్కల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, వద్య దేవేందర్ నాయక్, నర్సింహారెడ్డి, ధనలక్ష్మి, లక్ష్మిపతి తదితరులు , పాల్గొన్నారు.

### ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి



ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో చిన్నారి

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కళాశాల, బాలికల ఆశ్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక చిన్నారి ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో అలరించింది.

### శ్రీనివాస్‌కు సన్మానం

కేతేపల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గొర్రెల పంపిణీ పథకం కింద యాదవులకు నేరుగా రూ.2లక్షల నగదు అందజేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడంపై గొర్రెల పెంపకందార్ల సహకార యూనియన్ జిల్లా చైర్మన్ పోలబోయిన నర్సయ్యయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం యాదవ సంఘం నాయకులతో కలిసి కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యుడు దామల శ్రీనివాస్‌ను యాదవసంఘం నాయకులు సన్మానించారు. జటంగి వెంకటనర్సయ్యయాదవ్, అల్లి అంజన్‌యాదవ్, జటంగి మల్లయ్య, సైదులు, పాల్గొన్నారు.

### నాగలక్ష్మికి నివాళి

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని దొరకుంటకు చెందిన చింతకాలయ నాగలక్ష్మి(55) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో దేవూరి వెంకటాచారి, వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు, డాక్టర్ జబ్బార్, ఉన్నారు.

# కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి



చైతన్యనగర్‌లో ప్రచారం చేస్తున్న భాస్కర్‌రావు సతీమణి జయ



మాడుగులపల్లి : చిరుమర్తి గ్రామానికి ర్యాలీ వస్తున్న అభ్యర్థి భాస్కర్‌రావు

- మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్‌రావు

మిర్యాలగూడ : పట్టణ కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షోకు నియోజకవర్గంలోని గులాబీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు కోరారు. ఆదివారం పట్టణంలో మాట్లాడుతూ పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ నుంచి రోడ్‌షో ప్రారంభమై సాగర్‌రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ వరకు ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ పట్టణంతోపాటు మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున రోడ్‌షోలో పాల్గొనాలని కోరారు.

**అభివృద్ధి చేసే భాస్కర్‌రావును గెలిపించండి**

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన సతీమణి నల్లమోతు జయ అన్నారు. ఆదివారం పట్టణంలోని చైతన్యనగర్ దామరచర్ల మండలం వాడపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గా ఆమె మాట్లాడారు. అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే తిరిగి భాస్కర్‌రావును ఎమ్మెల్యేగా గెలిపించాలని మూడో సారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పూనాటి లక్ష్మీనారాయణ, నగేష్, నాగయ్య, శివ, రామస్వామి, లక్ష్మి, శోభ, రాజ్యలక్ష్మి, సుష్మా, కల్యాణి, సునీత, మంగాదేవి, సర్పంచ్ కొండూటి మాధవిసిద్ధయ్య, ఎంపీటీసీ అనంతలక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

# కుటుంబపాలనకు చరమగీతం పాడాలి

- దేవరకొండ బీజేపీ అభ్యర్థి లాలునాయక్

దేవరకొండ : రానున్న ఎన్నికల్లో కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని బీజేపీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలునాయక్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అయన మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి రహిత పాలన కోసం బీజేపీకి పట్టం కట్టాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ



ఓటు అభ్యర్థిస్తున్న లాలునాయక్

కార్యక్రమంలో నాయకులు నక్క వెంకటేశ్‌యాదవ్, గుండాల అంజయ్య, వనం పుష్పలత, వనం జగదీశ్వర్, నేతాళ్ల వెంకటేశ్‌యాదవ్, గంప ఫణి, సానగంటి రవి, ఉప్పల వెంకటేశ్, వస్కుల సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



మిర్యాలగూడ టౌన్ : ఓటుపై ప్రచారం చేస్తున్న ప్రజాస్వామ్య వేదిక ప్రతినిధులు



దేవరకొండ : మాట్లాడుతున్న నాయకులు

కొండమల్లేపల్లి : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా అభివృద్ధి చేసే నేతనే ఎన్నుకోవాలని ఆలిండియా సమతా సైనిక్ దళ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి, యేకుల సురేష్‌లు కోరారు. ఆదివారం కొండమల్లేపల్లిలో ఆలిండియా సమతా సైనిక్ దళ్ అధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల చైతన్య కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రాజకీయ పార్టీల ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్షులు గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**నోటా వద్దు– ఓటే ముద్దు**

మిర్యాలగూడ టౌన్ : ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక అధ్వర్యంలో ఆదివారం పట్టణంలో 'ఓటు ముద్దు..నోటా వద్దు' అనే నినాదంతో ఆ వేదిక ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ఓటు అనేది ఆయుధం లాంటిదన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. అనంతరం వేదిక ప్రతినిధులు కాలనీల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండా ప్రసాద్, చెరువల్లి కరుణాకర్, కాళిదాస్

# సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలి



ఉల్సాపాలెంలో సీపీఎం అభ్యర్థి రంగారెడ్డికి హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న ప్రజలు



అడవిదేవులపల్లి : ఉల్సాపాలెంలో ప్రచారం చేస్తున్న సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

అడవిదేవులపల్లి : నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై స్పందించే కమ్యూనిస్టులను గెలిపించాలని మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అడవిదేవులపల్లి మండలంలోని ఉల్సాయిపాలెం, ములకచర్ల, చింతచెట్టుతండా, బాల్నేపల్లి, చిట్యాల, గోనియాతండా, చాంప్లాతండ, కొత్తనందికొండ, జిలకరకుంటతండా, అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం గ్రామాల్లో సీపీఎం అభ్యర్థి రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డికి పలు గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ధన బలంతో ఎన్నికల్లోకి వస్తున్నాయని, కమ్యూనిస్టులది ప్రజాబలం మాత్రమేనని అన్నారు. అడవిదేవులపల్లి మండల కోసం పోరాడింది కమ్యూనిస్టు పార్టీలేనన్నారు. వివిధ రంగాల్లో కార్మికులకు ఎదుర్కొంటు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలను నిర్వహించినట్లు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఏనాడూ పేదల కోసం పని చేయలేదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం కార్యదర్శి శ్రీరాములునాయక్, మండల కార్యదర్శి జె. సైదులు, పుల్రా సైదానాయక్, రాంబాబు, రామాంజి, శివనాయక్, కోటిరెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా సిరాజ్‌ఖాన్

కొండమల్లేపల్లి : టీపీసీసీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా కొండమల్లేపల్లి మండలానికి చెందిన ఎంఏ.సిరాజ్‌ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఆదివారం పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జానారెడ్డి, బాలునాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్యాడ్మింటన్ కోచ్‌కు సన్మానం

మిర్యాలగూడ టౌన్ : ఒడిశాలో బలంగీర్‌లో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ చాంపియన్ షిప్ పోటీలకు తెలంగాణ సేపెక్ టీం నుంచి కోచ్‌గా ఎంపికైన మిర్యాలగూడకు చెందిన జిల్లా బ్యాడ్మింటన్ కోచ్ మారబోయిన రామకృష్ణను ఆదివారం ఇండోర్ స్టేడియంలో అసోసియేషన్‌తో పాటు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలో తెలంగాణ టీం ప్రతిభా కనబరిచే విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం క్రీడాకారులు కోచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



తెలంగాణ టీం కోచ్‌గా ఎంపికైన రామకృష్ణను సన్మానిస్తున్న క్రీడాకారులు

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. అనుముల మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు పోగుల నాగార్జునరెడ్డి ఆదివారం హాలియా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు జైవీర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం మండలంలోని ఎర్రచెరువుతండా, నెల్లికల్లు, మూలతండా, చెంచోనితండా, జాల్ తండా, గోడుమడక, బట్టువెంకన్నబావి, సఫావత్ తండా,నాయకునితండా, జమ్మనకోట, చింతలపాలెం గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డికి కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లికల్లు లిఫ్టు పేరుతో అధికార పార్టీ రెండు ఎన్నికల్లో ఓట్లు దండుకుందన్నారు. నెల్లికల్లు లిఫ్టును పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : ఎర్రచెరువుతండాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి

**జైవీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం**

త్రిపురారం : మండలంలోని సత్యంపాడు తండా, వస్త్రాం తండా, అల్వాల పడు గ్రామాల్లో నాగార్జునసాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ ధనావత్ భారతీ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో 271వ పోలింగ్ బూత్‌లో మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను యువజన నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు పద్మ, కోఆప్షన్ మెంబర్, పడిశల నాగరాజు,రవి కుమార్, గోవు శ్యాంసుందర్ రెడ్డి, సోమి రెడ్డి, అజయ్, నరేందర్, సైదులు, పాల్గొన్నారు.

**తమ్ముడి గెలుపునకు అన్న ప్రచారం**

నాగార్జునసాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డిని గెలిపించాలని అన్న కుందూరు రఘువీర్ రెడ్డి త్రిపురారంలో ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో యువజన సంఘం నాయకులతో కలిసి హోటల్‌లో చాయ్ తాగుతూ సందడి చేశారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసిరెడ్డి నరేష్, యువజన సంఘం అధ్యక్షుడు పీటీ రవి, చిలుముల శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారం : సత్యంపాడు తండాలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ ధనావత్ భారతీ

**జైవీర్‌రెడ్డిని గెలిపించండి**

నిడమనూరు: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని గెలిపించాలని మండల కేంద్రంలో పార్టీ నాయకులు మేరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో 13వ వార్డుల సాయినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుందూరు లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, వార్డు మెంబర్ కల్లు పురుషోత్తం రెడ్డి, శంకర్, నాయకులు లక్ష్మీనారాయణ, కంచర్ల రవీందర్‌రెడ్డి, యాదగిరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : భారత తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు రామలింగయ్య, మహిళ జిల్లా అధ్యక్షురాలు మాధవి, నర్సిరెడ్డి, నాయకులు బక్కారెడ్డి, నారాయణ, జగ్గారెడ్డి, మంగానాయక్, కిరణ్, వెంకన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కౌన్సిలర్లు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జానారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్ జావిద్, 47వ వార్డు కౌన్సిలర్ ఘని, మాజీ కౌన్సిలర్లు గిరిధర్, యాదగిరిలతోపాటు మరో వంద మంది బీఆర్ఎస్, సీపీఎం కార్యకర్తలు ఆదివారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీఎల్ఆర్‌ను గెలిపించడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం



ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

గరిడేపల్లి : మండల పరిధిలోని కుతుబ్షాపురం గ్రామంలో గల శ్రీ సీతారామలింగేశ్వరస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఇరువంటి చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# దళిత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించబోయే నియోజకవర్గ దళిత ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కె.నాగరాజు కోరారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఉత్తమ్ హాజరు అవుతున్నట్లు చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, టీపీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్, నాయకులు పాల్గొన్నారు.

# సేవలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ముందంజ

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్వర్యంలో రావులపల్లి ప్రసాద్ దంపతుల సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత డయాబెటిస్ శిబిరాన్ని ఆ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ముందంజలో ఉందని అన్నారు. కాగా, ఈ శిబిరంలో 130 మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్‌బాబు, వెంకన్న, ఉపాధ్యాయులు గోపి, కృష్ణయ్య, శంకర్, వీర్య, శ్రీనివాస్‌రెడ్డి, రవి, పవన్, సైదులు, వెంకన్న తదితరులు ఉన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

# ఆపదలో అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు



కోటాచారికి నగదు అందజేస్తున్న చిన్ననాటి మిత్రులు

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన ఆనెపు కోటాచారి గుండెజబ్బుతో బాధపడుతున్నాడు. దీంతో మండల కేంద్రంలోని వీవీ హైస్కూల్‌లో 1998– 99 విద్యా సంవత్సరంలో అతనితో పాటు పదవ తరగతి కలిసి చదివిన తోటి స్నేహితులు వైద్య ఖర్చులకు రూ.70వేల నగదు పోగుచేసి ఆదివారం బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు వాషి, సుధాకర్, గౌస్, అంజి, శ్రీను తదితరులు ఉన్నారు.

# దాతల సహకారంతో అన్నదానం



కోదాడఅర్బన్ : అన్నదాన దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మునగాల : మండల కేంద్రం శివారులో గల శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 2400 మంది అయ్యప్ప మాలధారులు హాజరైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. అన్నదానానికి కలకోవకు చెందిన కందిబండ శ్రీనివాసరావు- రమాదేవి దంపతులు, తాడువాయికు చెందిన వీరమల్ల సైదులు –వినోద దంపతులు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు, జిల్లా పెద్ద వీరస్వామి పాల్గొన్నారు.

**అన్నదాన దాతలకు సత్కారం**

కోదాడఅర్బన్ : కోదాడలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారులకు ఆదివారం దాతలు నోముల సత్యనారాయణ, నాగపార్వతి, రామకృష్ణ, కల్యాణి, పాలిశెట్టి నాగనర్సింహారావు, పద్మావతిల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి, సభ్యులు, మాలధారులు పాల్గొన్నారు.

# తిరుకల్యాణ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



తిరుకల్యాణ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరిస్తున్న గ్రామపెద్దలు

మునగాల : మండలంలోని నర్సింహాపురం గ్రామ పరిధిలో గల శ్రీకోదండరామస్వామి తిరుకల్యాణ మహోత్సవాలను జయప్రదం చేయాలని గ్రామ పెద్దలు కోరారు. ఆదివారం గ్రామంలో తిరుకల్యాణ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27 రాత్రి 12గంటలకు స్వామి వారి కల్యాణం, 28న ఉదయం పదిగంటలకు రంగనాథ స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఆలయ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబా శేషాచార్యులు, ఉపసర్పంచ్ అల్లి పద్మ, గ్రామపెద్దలు బొమ్మ చినవెంకన్న, కారింగుల సైదులు, వేమూరి సత్యనారాయణ, అల్లి చినరామయ్య, కేశగాని వెంకన్న, బారి లక్ష్మయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు బాజాల శ్రీను, చెరుపల్లి పిచ్చయ్య, సాయి పాల్గొన్నారు.